మెదడుకు మేత.. ప్రశ్నలు?

# కరెంట్ మీటర్

1 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో తొలిసారిగా ఓ భారతీయ నటి ఉత్తమ నటి పురస్కారం గెలుచుకుంది. ఆమె ఎవరు? ఆమె నటించిన చిత్రం ఏది?

2 బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాను 'రెమల్' మే 26న పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ తీరప్రాంతంలో తీరం దాటింది. ఈ తుఫాన్‌కు ఏ దేశం పేరుపెట్టింది? దీని అర్థం ఏంటి?

3 లాస్ ఏంజెల్స్ నగరంలో దొంగల కాల్పుల్లో ప్రముఖ హాలీవుడ్ నటుడు జానీ వాక్టర్ మరణించాడు. ఆయనకు ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చిపెట్టిన టీవీ సిరీస్ ఏది?

4 ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో జరిగిన 77వ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' చిత్రానికి గ్రాండ్‌ప్రిక్స్ అవార్డు దక్కింది. ఈ చిత్ర దర్శకురాలు ఎవరు?

5 బ్రిటన్‌లో జన్మించిన ఓ పదిహేనేండ్ల బాలుడికి ఇటీవల కేథలిక్ సెయింట్ హోదా లభించింది. 'గాడ్స్ ఇన్‌ఫ్లుయెన్సర్'గా పేరున్న ఆ బాలుడు ఎవరు?

6 రెండు ఆసియా ఖండపు దేశాల మధ్య 70 ఏండ్లుగా బద్ధశత్రుత్వం నెలకొన్నది. అందులో ఒక దేశం ఇటీవల మరో దేశంపై చెత్త బెలూన్లతో దాడిచేసినట్లు వార్తలు వచ్చాయి. ఆ దేశాలు ఏవి?

7 ఘనా దేశానికి చెందిన ఓ బుడతడు ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన చిత్రకారుడిగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ‌లో చోటు దక్కించుకున్నాడు. ఆ చిచ్చరపిడుగు ఎవరు?



8 ఇండియన్ ప్రీమియర్ లీగ్ – 17వ సీజన్ ముగిసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించి కోల్‌కతా నైట్ రైడర్స్ విజేతగా నిలిచింది. ఈ పోటీల్లో అత్యుత్తమ పిచ్, మైదానం అవార్డును ఏ స్టేడియం దక్కించుకుంది?

9 నాలుగు వేర్వేరు దేశాల లీగ్స్‌లో అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాడిగా ఓ ప్రసిద్ధ ఫుట్‌బాల్ ఆటగాడు రికార్డు సాధించాడు. అతనెవరు?

10 ఓ ఆసియా ఖండ దేశంలో భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడ్డాయి. వందల మంది సజీవ సమాధి అయిన ఈ దుర్ఘటన ఏ దేశంలో జరిగింది?



## జవాబులు

1. అనసూయ సేన్‌గుప్త, 'ద షేమ్‌లెస్' చిత్రం.
2. ఒమన్ దేశం, అరబ్బీ భాషలో ఇసుక అని అర్థం.
3. జనరల్ హాస్పిటల్
4. పాయల్ కపాడియా (ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ మహిళా దర్శకురాలు)
5. కార్లో ఆక్యుటిస్ (2006లో ల్యుకేమియాతో మరణించాడు)
6. ఉత్తర కొరియా దేశం దక్షిణ కొరియాపై చెత్త బెలూన్ల దాడి జరిపింది.
7. ఏస్ లియామ్ ననా శామ్ అంక్రా
8. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం.
9. పోర్చుగల్ కెప్టెన్ క్రిస్టియానో రోనాల్డో
10. పపువా న్యూ గినియా